## ఎమ్మెల్యే జీఎమ్మార్‌కు ఘన స్వాగతం



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తకోట , జూన్ 12 (ప్రభన్యూస్) :** అమెరికా పర్యటన అనంతరం స్వదేశానికి విచ్చేసిన దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి దంపతులకు కొత్తకోట కాంగ్రెస్ నాయకులు బుధవారం ఉదయం శంషాబాద్ ఎయిర్పోర్ట్ లో వారికి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలందరి ప్రేమానురాగాలతో విదేశీ పర్యటన సంతోషంగా ముగిసిందని అందరి యోగ క్షేమాలు తెలుసుకొని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పల్లెపాగు ప్రశాంత్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి , కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి , కురుమూర్తి దేవస్థానం కమిటీ మెంబర్ శంకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు 5వ వర్ధంతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

**గద్వాల (ప్రతినిధి), జూన్ 12 (ప్రభ న్యూస్) :** బుధవారం గద్వాల నియోజకవర్గంలోని గట్టు మండలం, బల్గేర గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కీ.శే గట్టు భీముడు 5వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఆయన ఆత్మ శాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించిడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు సతీమణి భువనేశ్వరి, తమ్ముడు మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి లు బాసు శ్యామల, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, కౌన్సిలర్ మురళి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మండలం సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ నాయకులు భీమ్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, కుటుంబ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బాల కార్మిక నిర్మూలన దినోత్సవం



బడిబాట ర్యాలీలో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఉపాధ్యాయులు

**వడ్డేపల్లి జూన్ 12 (ప్రభ న్యూస్ ) :** బుధవారం బుడమొర్స్ గ్రామంలో అంతర్జాతీయ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవంసందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆధ్వర్యంలో ఈ ఏ యూత్, గ్రామ పెద్దలతో ర్యాలీ నిర్వహించి,అనంతరం పాఠశాలలో బడిబాట కార్యక్రమ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల CRPF కమిటీ ద్వారా 2మండలంలో పాఠశాల మౌళిక సదుపాయాల కల్పనకు, రవాణా సదుపాయం, జూనియర్ కళాశాల ఏర్పాటు పై వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో MPDO రమేష్ , MEO నర్సింహ , MPEO తిరుపతన్న, జిల్లా JAC నాయకులు అడ్వొకేట్ మధుసూదన్ బాబు, HM రవీంద్ర, మాజీ సర్పంచ్ తిమ్మప్ప, మండల కన్వీనర్ గొల్ల సుధాకర్, చిన్న యేసు, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షులు నాగ శిరోమని(చిట్టి) అమరవాయి కృష్ణ రెడ్డి, MV ఫౌండేషన్ కోఆర్డినేటర్ హనిమిరెడ్డి పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని అందరికీ వర్తింపజేయాలి

**ఉండవెల్లి,జూన్ 12(ప్రభాన్యూస్):** జిల్లావ్యాప్తంగా ఉన్న అర్హత కలిగిన అందరికీ గృహ జ్యోతి పథకాన్ని వర్తింపజేయాలని సిపిఎం పార్టీ ఉండవెల్లి మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఉండవెల్లి మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తామని హామీ ఇచ్చిందని ప్రాథమిక స్థాయిలో అమలు కావడం లేదని లబ్ధిదారులలో చాలామంది కి చిన్న చిన్న కారణాలతో ఈ పథకాన్ని వర్తింపకుండా చేయడం సరైనది కాదని దీనివల్ల లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రాజు జీకే ఇదన్న మండల నాయకులు మాశపోగు వెంకటేశ్వర్లు, కే నర్సింహులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనానికి రూ.50వేల ఆర్థికసాయం



పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న గాదరి చంద్రశేఖర్, గాదరి లింగమ్మ



ఆర్థికసాయం అందజేస్తున్న గాదరి లింగమ్మ, చంద్రశేఖర్

**పెద్దకొత్తపల్లి జూన్ 12 (ప్రభ న్యూస్) :** పేద విద్యార్థుల భవిష్యత్తు ఆగం కాకూడదని విద్యార్థులు విద్యకు దూరమై ఆగం కారాదని ఆవేదనకు గురైన ముష్టిపల్లి గ్రామానికి చెందిన గాదరి లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 50000 ఆర్థిక సహాయం అందించి విద్యార్థుల మధ్యాహ్నం వండించి విద్యార్థులకు వడ్డించడం కోసం ఆదర్శప్రాయులుగా ముందుకు రావడం జరిగింది.గత ప్రభుత్వ హయాంలో మండలంలో ముష్టిపల్లి దేవల్ తిరుమలాపూర్ చంద్రకల్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందని ద్రాక్షగా మారింది. అలాంటి పరిస్థితి రాకూడదని మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘం అధ్యక్షురాలు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గాయకురాలు గాదరి లింగమ్మ కవి గాయకుడు గాదరి చంద్రశేఖర్ లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదేవిధంగా ప్రాథమిక పాఠశాల లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు కోసం ముగ్గురు వ్యక్తులను గాదరి సొంత ఖర్చులతో నియమించి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వండే విధంగా 50 వేల రూపాయల నగదును కూలీలకు అందజేశారు.

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 18 నెలలపాటు పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లేకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరం కావడం జరిగిందని చలించిపోయిన వారు గత సంవత్సరం మాదిరిగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లేదు అనే వినికిడి విద్యార్థులకు తెలియకూడదని ముందుకు వచ్చి 50 వేల రూపాయల నగదును విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట కూలీలకు ఏర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరంలో 18 నెలల పాటు మధ్యాహ్నం భోజనం బంద్దైన ఎవరూ పట్టించుకోకపోవడమే విద్యార్థులకు శాపంగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం బిల్లు రాకపోవడంతో వంట కూలీలు వంటలు చేయడం మానేశారని గ్రామ ప్రజలకు తెలిపిన ఎలాంటి స్పందన లేకపోవడంతో మధ్యాహ్నం భోజనం బంద్ అయింది. గత సంవత్సరం మాదిరిగా ఉండరాదని ముందుకు వచ్చి విద్యార్థులు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలని వారు కోరారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటాయి విద్యా అనే మహావృక్షం వేళ్ళు చేదుగా ఉన్న ఆ వృక్షాలు అందించే ఫలాలు మధురంగా ఉంటుంది అని గ్రహించిన గాదరి లింగమ్మ చంద్రశేఖర్ లు పాఠశాలకు రాకుండా విద్యార్థుల భవిష్యత్తు వృధా కారాదని ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందజేశారు.దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీమండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం అందించిన దుస్తులను పాఠ్య పుస్తకాలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య రామారావు అదేవిధంగా 50 వేల రూపాయలను ఆర్థిక సాయంకాలం అందించిన గాదరి లింగమ్మ చంద్రశేఖర్ లు పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు దుస్తులను పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం కుటుంబ సమస్యలను సాకు పెట్టి విద్యార్థులు పాఠశాలకు రావడం మానేయకూడదని ఎన్ని సమస్యలు ఉన్నా తల్లిదండ్రులు చూసుకుంటారని మీరు మాత్రం ప్రతినిత్యం పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయుల బోధించే విద్యను స్వీకరించి ఉన్నత లక్ష్యాలను పొందే విధంగా శ్రమించాలని వారు అన్నారు. కార్యక్రమంలో తిరుపతయ్య చిన్న నరసింహ పాల్గొన్నారు.

## ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం



**వంగూర్ జూన్ 12 (ప్రభన్యూస్) :** మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాయకులు కార్యకర్తలు ప్రజలు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి కి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రేవంత్ రెడ్డి సోదరుడు గ్రామ అభివృద్ధి చైర్మన్ యనమల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఎంపీ మల్లు రవికి శాలువాలతో సత్కరించారు. వంగూర్ జడ్పిటిసి కెవియన్ రెడ్డి ఆయన ఎంపీ మల్లు రవి కి శాలువా కప్పిన వారిలో ఉన్నారు. కొండారెడ్డిపల్లి పోల్కంపల్లి గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఒంగూరు మండల జెడ్పిటిసి కెవిన్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పండితరావు వంగూర్ ఎంపీటీసీ రమేష్ గౌడ్ రంగాపూర్ సిం గల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి ఎంపీపీ భీమమ్మ లాల్ యాదవ్, నాయకులు పులిజాల కృష్ణారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయక్ బొజ్జ కృష్ణారెడ్డి మాజీ ఉప సర్పంచ్ వేమారెడ్డి గుజ్జుల శేఖర్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ అవిశ్వాసానికే మద్ధతుగా ఓటింగ్



అవిశ్వాస తీర్మాణం ఫలితాలు వెల్లడిస్తున్న ఆర్డీవో మాధవి

**అచ్చంపేట, జూన్ 12 ప్రభ న్యూస్ :** అచ్చంపేట పురపాలక సంఘం బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా ఓట్లు పడ్డాయని పురపాలిక పోస్టింగ్ అధికారిని, అచ్చంపేట ఆర్డిఓ కే. మాధవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం నాడు ఉదయం 11 గంటలకు అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ ఒంటెద్దు పోకడ, ఏకపక్ష నిర్ణయాలపై నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో 16 మంది కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అవిశ్వాసానికి ఓటు వేశారని తెలిపారు. అచ్చంపేట పురపాలక సంఘంలో మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా 16 మంది అవిశ్వాసానికి ఓటు వేశారని తెలిపారు. నలుగురు కౌన్సిలర్లు మాత్రం అవిశ్వాసానికి ఓటు వేసేందుకు దూరంగా ఉన్నారని తెలిపారు. అవిశ్వాసపు ఫలితాలను కలెక్టర్ గారికి నివేదించడం జరుగుతుందని తదుపరి ఉత్తర్వుల మేరకు మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డిఓ మాధవి తెలిపారు.

**మున్సిపల్ చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి :** బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానంకు మద్దతుగా 16 మంది కౌన్సిలర్లతోపాటు ఎమ్మెల్యే కూడా అవిశ్వాసానికి ఓటు వేయడంతో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ చైర్మన్ పదవి నుంచి వైదలగడం తప్పనిసరి అయింది. ఎమ్మెల్యే తో పాటు ఓటింగ్లో పాల్గొన్న 16 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు తెలిపినట్టు తెలుస్తోంది. తదుపరి జరగనున్న చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గార్లపాటి శ్రీనివాసులు కు చైర్మన్ పదవి వరిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27.06.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 101042518728 | డి.వెంకట్రాములు | తండ్రి లక్ష్మయ్య | ఇంటి నెం.2 86 1 అడ్డకల్ (మం) గుడిబండ, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509382 | 04/11/2023 | 218,359.55 |

**వేలం తేది : 27.06.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్